ఆదివారము

Reg. No. M. 4479

ఆంధ్రపత్రిక

విడిపత్రికఅణా

Founder: K. NAGESWARA RAO.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 20-12-42 * No. 28

వరోనెజు ప్రాంతానరషియనువిజయం

శత్రుసైనికశ్రేణులు భేదించబడినవి

బోగుచారు నగర ఆక్రమణ

స్టాలిన్‌గ్రాడు రంగంలో శత్రువుకు అపారనష్టం

లండను, డిశంబరు 19:—

రష్యాలో సోవియటు సైన్యములకు నూతనముగా నొకగొప్పవిజయము చేకూరినది.

మధ్యరంగమునకును స్టాలిన్‌గ్రాడ్ రంగమునకును మధ్య అత్యంత ప్రాధాన్యము వహించు వరోనెజ్ ప్రాంతమున సోవియటు సైన్యములు జర్మనా శ్రేణులను భేదించెనని నేటిరాత్రి ప్రొద్దుపోయి మాస్కోలో గావింపబడిన ప్రకటన తెలుపుచున్నది. కొన్ని స్థలములలో సోవియటు సైన్యములు 32 నుండి 56 మైళ్లు వరకుముందుకు వెళ్లిరి.

200 జనావాసములకు పైగా రష్యావారి వశమయ్యెను

మాస్కో, డిసెంబరు 19:—

నేటిరాత్రి గావింపబడిన ప్రత్యేక ప్రకటన ఈ క్రిందివిధముగా నున్నది:—

కొన్నాళ్లక్రిందట మన సైనికులు డాన్ నది మధ్యప్రాంతములలో జర్మనులపై పోటు ప్రారంభించియుండిరి. రెండు వైపులనుండి, అనగా వాయవ్యదిక్కున వ్యాకలిట్వా ప్రాంతమునను, తూర్పునుండి పోపోవస్కయా ప్రాంతమునను పోటు ప్రారంభింపబడెను. 200 కు పైగా జనావాసములు మన సైనికుల వశమయ్యెను. వీనిలో ఈక్రింపట్టణములు కలవు. నోవ్యాకలిట్వా, గొంట్సెవిస్కయా, బొగుచార్, సబలీ, టాబిజ్జీ, పొపోవస్కయా.

బొగుచార్ డాన్‌నది పశ్చిమ తటమున వరోనెజ్‌కు 140 మైళ్ళ ఆగ్నేయమునను స్టాలిన్‌గ్రాడుకు 180 మైళ్లు ఈశాన్యమునను వున్నది.

మన సైనికులు ముందుకు వెళ్లి 9 శత్రు పదాతి డివిజనులను, ఒక పదాతి దళమును ఓడించి చెల్లాచెదరు గావించిరి. నాలుగు శత్రు పదాతి డివిజనులకు, ఒక శత్రు టాంకుదళమునకు విశేషముగా నష్టము కలిగెను. నాల్గు రోజుల పోరాటములో శత్రువులు 10 వేలకు పైగా హతులు చేయబడిరి.

శత్రు రవాణానావ విధ్వంశము

నల్లసముద్రములో మన యుద్ధనావలు 8 వేల టన్నుల శత్రు రవాణా నావను ముంచెను.

స్టాలిన్‌గ్రాడు ప్రాంతమున నాశము చేయబడిన 18 రవాణా విమానములతో సహా, డిసెంబరు 18 న తేదీన మన విమానములు, విమాన యుద్ధములలోను, భూమి విధ్వంసములలోను, 82 విమానములు నష్టమైనవి.

(2 వ పేజి చూడుడు)

స్పెయిను, పోర్చుగలు సంప్రదింపులు

లిస్బను, డిసెంబరు 19:—

స్పెయిను, పోర్చుగలు దేశాలు రెండు యుద్ధంలో చేరకుండా తటస్థంగా నుండుటగూర్చి పోర్చుగలు ప్రధాని డాక్టర్ సలజరు గారును, స్పెయిను విదేశాంగ మంత్రి జనరలు జోర్డానాగారును నేడు చర్చించిరి. అవసరమయితే ఒండొరుల సహాయ విధానంకూడ చర్చింపబడెను.

జర్మనికి ఫ్రాన్సుకార్మికులు

నాజీలనిరంకుశనిర్బంధచర్యలు

వాషింగటను, డిసెంబర్ 19:—

జర్మనీలో పనిచేయుటకు ఫ్రాంసునుండి మనుష్యులను వారియిష్టానుసారం తీసుకుపోయే సాకు పెట్టి, ఫ్రాంసును ఆక్రమించిన పిదప కేవలం బలవంతంగా ఫ్రెంచివారిని జర్మనులు యెత్తుకపోవుచున్నారని, స్వతంత్ర ఫ్రెంచి కార్యాలయంవారు నేడు ప్రకటించిరి. 20-30 సంవత్సరాలు గలవారిని, వారి కుటుంబాలకు ఇప్పటికే అవకాశమైనా లేకుండా అమాంతంగా జర్మనీకి యెత్తుకపోవుచున్నారు. ఒక పరిశ్రమల కేంద్రంలో మొత్తం పనివారిలో 35% వంతు తీసుకపోబడిరి. ఫ్రెంచి జైళ్లలోనున్న దొంగలు మాంతకులను ఖైదీలను కూడ జర్మనీకి తీసుకపోవుచున్నారు.

బర్మాపై మిత్రసేనల దాడి

ఆక్యాబునకు 60 మైళ్లవరకు ఆక్రమించిరి

శత్రువు నిరోధించకుండా వెడలిపోయెను

ఢిల్లీ, డిశెంబరు 19:—

మిత్రమండలి ప్రకటన యిట్లు గలదు:—

గత కొద్ది రోజులలో మన సేనలు కొన్ని అరకాను - ఇండియా సరిహద్దు జాతి దక్షిణము నైపున పడమటి బర్మాలోనికి చొచ్చుకొనిపోయి, మాంగ్‌డా, బితుడాంగ్ ప్రాంతములను ఆక్రమించు కొనిరి. ఈ ప్రాంతము ఆక్యాబు రేవునకు పడమర వాయవ్యదిక్కులకు నడుమ 60 మైళ్ల దూరమునం దున్నది. శత్రు వీప్రాంతమును, మనం బర్మానువిడిచి నప్పటినుండి ఆక్రమించియుండెను; రక్షణదేర్పాటులు గూడ చేసుకొనుచుండెను. కాని యిపుడు నిరోధించకుండా వెడలిపోయెను.

విమానదాడి

నిన్న (18 తేదీ) రెండోరోజు చర్యలు జరిగెను. రాయలువిమానాలు జపానువారి రాత్రి మించిన రాతిడాలక్ గ్రామంపైదాడిచేసినవి. ఇది మాంగ్‌డా-ఆక్యాబుమార్గమునమధ్యలో నుండి నీటితీరాన, భవనములపైని బాంబులు వేయబడెను. చాల నష్టం కలిగెను. మంట లగపడుచుండెను.

హైటరువిమానాలు మాయూనదిపాడుగున దాడిచేసినవి.

బర్మాపై బాంబులు

నిన్న రాత్రి వెలింగ్‌టను విమానాలు ఆక్యాబునగరంపై బాంబులు వేసినవి. ఈ చర్యలన్నింటినుండి మన విమానాలన్ని తిరిగి వచ్చినవి.

స్థలప్రాముఖ్యం

నేటి ప్రకటనలో తెలుపబడిన బర్మాపై పురోగమన దాడి, బర్మాను విడిచి వచ్చిన పిమ్మట సరిహద్దు దాటి బ్రిటిషు ఇండియను సేనలు చేసిన ప్రథమదాడి ఇదియే ఇదివరకు మనసేనలు గస్తీతిరుగుటనేగుచూచుట మాత్రం చేయుచుండిరి. బ్రిటిషు ఇండియను సైనికోద్యోగులు గూడ, స్థానిక అస్థిర సైనికులతో కలసి శత్రు వాక్రమించిన బర్మాలో కడు దూరం పోయి, జపాను సేనల చర్యల గూర్చి విలువైన సమాచారము తెచ్చుచుండిరి. ఇవి సేనలు నీటిపైని గూడ జరిగినవి. కొందరు కాల్బలం ఉద్యోగులు, చిన్న

(2..వ పేజి చూడుడు)

స్వరాజ్య మందిరం

లండనులో స్థాపన

జాతీయవారం జరుపవ ఇండియాలీగు ఏర్పాటులు

(స్వకీయ విలేఖరి)

లండను, డిశంబరు 19:—

బ్రిటిషుదీవులందున్న భారతీయులందరు సమావేశమగుచుండుటకు కేంద్రస్థలము "స్వరాజ్యమందిరము" ఒకటి లండనులో తెరువబడెను. ఇందు గ్రంథాలయము ముండును. ఉపన్యాసాలకు గదియుండును. అందు భారతీయ నాయకులందరి చిత్రపటము లమర్చబడును. స్వరాజ్యమందిరమునందు పక్షానికో ఉపన్యాసం, భారతీయసమస్యల గూర్చి యేర్పాటులు చేయబడును. బ్రిటిషు వారికి భారతీయులకు మంచి ఆకర్షణీయముగా నుండగలదు. ఈమందిరసభ్యులు జనవరి 30-వ తేదీన ఛోనక్సుతియేటరులో గొప్ప భారతీయప్రదర్శనం యేర్పాటుచేయుదురు. అందు భారతీయ స్వాతంత్ర్యోద్యమ చరిత్రకవ్వరు పబడును.

జాతీయవారం

ఇండియాలీగువారు జనవరి 26 నుండి ఒకవారంరోజులు "భారతీయ జాతీయ వారం" జరుపనెంచిరి. వెస్టెండులోనున్న పెద్దకొలిడియం తియేటరులో నిది జరుగును. పెద్దబహిరంగసభలు ప్రదర్శనాలు జరుగును.

(స్వ. వి.)

శత్రునావల నాశనం

ఆఫ్రికాకు సప్లయిల నిరోధం

దినానికి ఒక నావ ముంచబడుతూ వున్నది

అడ్మిరలు కన్నింగుహాం ప్రకటన

ఆల్జియర్సు, డిసంబరు 19:—

ఉత్తర ఆఫ్రికాలో మిత్రమండలి ఎక్సు పెడిషనరిఫోర్సు అధికారి అడ్మిరల్ సర్ ఆండ్రు కన్నింగుహాంగారు నేడొక ప్రకటన గావించుచు టునీషియా ప్రాంతమున శత్రువులకు సప్లయితెచ్చు నావలు దినమున కొకటి చొప్పున ముంచబడుచున్నవని తెలిపిరి.

ఆఫ్రికాకు సప్లయి

ఇటలీ నౌకాబలమును చులకన చేయుటకు వీలులేదు. కాని, ఉత్తర ఆఫ్రికాలో మిత్రమండలి సేనలకు కలిగిన విజయం ఫలితంగ మాల్టానుండి ఆఫ్రికాకు సప్లయిలు పంపు విషయమై ఇంతవరకు ఉన్న అవరోధాలు తొలగిపోయినవి. ఇంతకుముందు మాల్టాకు సప్లయిలు పంపడంకూడ కష్టతరమైన కార్యముగ నుండెను. ఇప్పుడు పరిస్థితులు తారుమారైనవి. మాల్టాపై మాల్టా నుండి ఆఫ్రికాకు మనం సప్లయిలను నష్టం లేకుండ పంపగలుగుచున్నాము ఇంతకు పూర్వము మనకుండిన స్థితి ఇప్పుడు ఆక్సిసు వారికి సంభవించినది. వారు ఉత్తర ఆఫ్రికాకు ముందువలె నిరాటంకంగ సప్లయిలు పంపజాలుకున్నారు.

అలెగ్జాండరుగారి రివ సైన్యానికి సప్లయిలు యెట్టికొరత లేకుండ చేర్చబడుచున్నవి.

ఫ్రాన్సునావలు

ఫ్రాన్సునావలను మిత్రమండలివారు ఎంతవరకు ఉపయోగించుచున్నారో వివరించుచు సర్ కన్నింగుహాంగారు ఇట్లు చెప్పిరి:—డాకరు రేవులోనున్న ఫ్రాన్సు యుద్ధనావలు కొస్తా రక్షణకార్యములకు పయోగింపబడుచున్నవి. ఆనావలలో కొన్నిటికి రిపేర్లు అవసరమై యుండుటచే వాటి నుపయోగించ వీలులేకున్నది.

అలెగ్జాండ్రియాలో వున్న ఫ్రాన్సు యుద్ధనావలు ఇంకను మిత్రమండలి పక్షం చేరలేదు కాని అతిత్వరలోనే మిత్రమండలి పక్షం రాగలవని నమ్ముచున్నాను.

టులానులోని ఫ్రాన్సు యుద్ధనావలు ఏపక్షం చేరునో చెప్పుటకు వీలులేకుండెను. ఆనావలు శత్రువశం కాకుండ మునిగిపోయి వందున, మిత్రమండలి వారి ఆందోళన కొంతవరకు తగ్గినది. కాని ఎన్నడూ ఫ్రాన్సు యుద్ధనావలు మిత్రమండలికి ప్రతిగ విలువిచ్చి యుద్ధము చేయవని నాకు విశ్వాసమున్నది.

ఈ వారం శత్రునష్టాలు

ఈ వారంలో 17 శత్రు సప్లయినావలు ముంచబడినవనియు శత్రుపురుషు యింతటి నష్టం ఇటీవల కలుగలేదనియు అధికారులు తెలుపుచున్నారు.

సర్టీచేరువలో బ్రిటిషుసేనలు

నొఫిలియాను ఆక్సిసుసేనలు ఖాళీచేసెను

కైయిరో, డిసెంబరు 19:—

ఆక్సిసుసేనలు నొఫిలియాను ఖాళీచేసినట్లు అధికారికంగా ప్రకటింపబడినది.

సర్టీదగ్గర మిత్రసైన్యం

బ్రిటిషుసేనలు సర్టీనుండి 20 మైళ్లదూరంలోపుగానే ఉన్నట్లు మొరాక్కోరేడియో ప్రకటించెను. సర్టీనగరం నిన్న ఆక్సిసుసేనలు ఖాళీచేసిన నొఫిలియాకు పడమరగా 70 మైళ్ల దూరంలో ఉన్నది.

నొఫిలియు ఖాళీ

ఆక్సిసుసేనలు నొఫిలియాను ఖాళీచేసి సముద్రతీరంరోడ్డువెంట నింకా ఇనుకకు పోవుచున్నట్లు, నిన్న నంతము మనసేనలు ఆక్సిసుసేనలను వెన్నంటి తమివేయుచున్నట్లు జాయింటు యుద్ధప్రకటనలో తెలుపబడినది. ఇందులో భూసైన్యములకు విమానములు తోడ్పడుతూ సుల్తాన్ప్రదేశములో వెనుకకుపోతున్న శత్రువులపై దాడిజరిపెను.

జెనరలు మాంటుగామెరీ సేనలు సముద్రతీరపురోడ్డునట్రిపోలీవైపు నుండుసుపోతూ నొఫిలియాకు పడమరగా నున్న ఆక్సిసు సేనలను హింసించుచున్నట్లు కైయిరోలోని రాయిటరు విలేఖరి వ్రాయుచున్నాడు.

విమానదాడుల తోడ్పాటు

ఈ అష్టమసైన్యపురోగమనంలో ఉన్న విశేషమేమిటంటే, శత్రువు తన విమానాశ్రయాలను ఖాళీచేసిన నియమాలలోనే వాటిని రాయలు విమానాలు ఆక్రమించి మన భూసైన్యాలకు తోడ్పడుచుండెను.

శత్రుసేనల తిరోగమనం

రామెలు సైన్యాలు పశ్చిమంగా వెనుకకు పోవటంలో క్రిందటి ఆదివారంనుంచి 190 మైళ్లు పాగట్లేను. నాజీమాట్రటియవద్ద జర్మనుటాంకు, ఫిఫ్థంగులు, బంధ్లు యెక్కువ నాశనం చేయబడెను. జర్మనులు యుద్ధరంగంలో శవాలక్రింద ఫిరంగులనుంచి దానిని చుట్టుపన్నుతూ చుక్కలయ్యేటట్లు చేస్తున్నారు.



ట్రిపోలిటానియాలో అష్టమసైన్యం ప్రవేశించు నవకాశములు

లండను, డిసెంబరు 19:—

ట్యూనిసియాలో పెద్దయుద్ధము రానున్నదనియు, అందుకు మిత్రమండలి సర్వవిధముల సన్నాహముల జేసియుండెననియు, విజయవిశ్వాసము సర్వత్ర గలదనియు, ఆరంగమున నున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

యుద్ధసన్నాహములు

జర్మనులును మరట్టి యుద్ధమును సాగించుటకు సిద్ధమగుచున్నారు. ట్యూనిసుకు నైరృతిగా పెద్దటాంకులదళ మున్నట్లు, సైన్యాన్ని త్వరపడి హెచ్చుచేస్తున్నట్లు తెలియుచున్నది. ముఖ్యంగా దక్షిణరంగాలలో బ్రిటిషువారు ఫ్రెంచిసేనలతో జేరుతూ ఆక్సిసు సేనలను కవియజూచుచుండుట చేత అచట యెక్కువ సన్నాహములు జరుగుచున్నవి.

ట్రిపోలిటానీ ప్రవేశింప అవకాశం

అష్టమ సైన్యం ట్రిపోలిటానియాలో ప్రవేశించవచ్చునని యిటు ఉత్సాహముతో నున్నారు. ఆక్సిసుసేనలును ట్రిపోలిటానియానంతను ఖాళీచేసి తమ ఉత్తర ఆఫ్రికా సేనల నన్నింటిని ట్యునీషియాలో యీశాన్యభాగాన చేర్చెదరనుకొనుచున్నారు. ఇటలీ సేనలు ట్రిపోలిటానియానుండి ట్యునీషియాలోకి పోవుచున్నవి. శత్రువుకు పడమరగా ఫ్రెంచి సేనలు పట్టుకొన్న ఇటాలియను ఖైదీలు గతవారం ట్రిపోలిటానియాలో నుండిరి. వారు ట్రిపోలీనుండి గావిసుకు ఓడలలో వచ్చి ఒడ్డునజేరి సైకిళ్లపోతుండగా పట్టుపడిరి. ట్రిపోలీనుండి ట్యునీషియాకు కొన్ని జర్మను సేనలు అదివరలో వచ్చిన ఇటాలియనులు ముసోలినీ ఆఫ్రికా సామ్రాజ్యంలో ఉన్న కడపటి జట్టు గూడా దాన్ని వదలిపోవుచున్నారనీ

(2 వ పేజి చూడుడు)

ఇందుగల డందులేడని సందేహమువలదు చక్రిసర్వోపగతుండు
ఎందెందు వెదకిచూచిన | అందందే గలడు దానవాగ్రణి వింటే! — పోతన



ఆత్మవిశ్వాసం కోసం తండ్రి రాజసాన్ని ధిక్కరించిన ప్రహ్లాదుని కథ పురాణ గాథ.

ఆలాగే

ఆత్మవిశ్వాసంకోసం తన ప్రభువు రాజసాన్ని ధిక్కరించిన ఈ పోతన కథ మనదేశంలో జరిగిన యథార్థ గాథ.

ఈ సాత్వికమూర్తి ప్రచండ రాజస బలంతో యెలా యెదురుకొన్నాడో—చూడండి.

త్వరలో వస్తున్నది

వాయినివారి చిత్ర పోతన

సంగయ్య నటించిన చిత్రము. దర్శకత్వం: కె.వి.రెడ్డి, B.Sc. Hons.



సైజాయ్సు డొమినియనులకు పోలీ యేజంట్లు
నేకునల్ ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

రూ. 100/-లు బహుమతి
స్టో ప్రో
సంతానసిరోధానికి.
సంతానసిరోధానికి నిఖార్సయినమందు. కష్టు నిల్చిపోదు. మూడుమాత్రలు చాలు. ఒకసారి దీని గుణాన్ని పొందారు. ఒక్కటి నిరి పరిపోయేది రు. 2/8/- 3 పుంలకు రు. 5/-. పోస్టేజి వేరు. O (2-103)
MAGIC CURE MEDICINE SUPPLY CO.,
(A. Pt.) P. B. 203, Lahore.

అమ్మకం
స్టీలర్సు టు బాకో క్యూరో
మీటరు 2కొక్కటి రు. 4-15-0
పోస్టేజి వేరు. వివరములకు:— ఆక్మి,
పో. బా. 182, మద్రాసు.

మార్బుల్సుతో 250 గ్రోసుల బాళీ
సోడా 8 బౌలీ సీసాలు అమ్మబడును. వివరములకు వ్రాసి కనుగొనుడు. బి. భీమశంకరం, కంట్రాక్టరు, విశాఖపట్టణము.

కావలెను
ఎల్ యిండియా యిండస్ట్రియల్ ట్రేడ్ డెవలపింగ్ కంపెనీ లిమిటెడ్, లాహోరు. 1940 ఆగస్టు 1 వ తేదీవరకు సవరణచేయబడిన 1913 సం॥రం గవర్నమెంటు ఆఫ్ యిండియా ఆక్టు 7 ప్రకారము బొంబాయిలో రిజిస్టరు కాబడి స్థాపింపబడినది.)
మంచి జీతముపై బళ్లారిజిల్లా యితర ప్రాంతములందు క్షేత్రకరులు కావలెను. పూర్తి వివరములకు వ్రాయుడు. కంట్రోలర్ ఆఫ్ రేజిస్ట్రేషన్ అండ్ బ్రాంచెస్, ఎ. ఐ. ఐ. & టి. డి. కంపెనీ లిమిటెడ్, తేరుపేఠ, బళ్లారి.

రాంపూరులోజుగ్గిలాల్ కమలాపత్ గారిచే నెలకొల్పబడిన గ్లాస్ ప్లాంట్ మాన్యఫ్యాక్చరుయొక్క పెద్ద ఫ్యాక్టరీకి తేలుపనివారు, జెల్లర్లు, గమ్మరులు, తగరపు పనివారు, ఫిట్టర్లు మొదలైన మంచి టెక్నికల్ అనుభవము గలవారు కావలెను. అనుభవమున్నవారే దరఖాస్తు పంపుకొనవలెను. వివరములకు:— బాక్సు నెం. 1884 c/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

జమున
మూలికాతైలం
పుండ్లు, గోతలు, కాయలు, గజ్జి, కర్పాన్, దద్దు, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, గడ్డలు, యివి అని అనగానే సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది వేరే లేదని హిందూదేశమందంతటను ఖ్యాతి గాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును.
చెల పెద్ద డబ్బి రు. 0—12—0
చిన్న డబ్బి రు. 0—2—3
తయారుచేయువారు:—
పిరె కెమికల్ వర్క్సు,
గుంతకల్ (ఇండియా.)

రాజమహేంద్రవరం
సమావేశం

వివాదాంశాలు - వాటి పరిష్కారము
ఐకమత్యము అవసరమని అధ్యక్షుని ఉద్బోధ

(మా ప్రత్యేక విలేఖరి)

రాజమండ్రి, డిసంబరు 18:—

రాజమండ్రిలో ఆంధ్రమహాసభ స్థాయిసంఘసమావేశములు ముగిసినమిమ్మట మహాసభాధ్యక్షులు విజయనగరము మహారాజకుమార్ సర్ విజయగారు రాజమండ్రినుండి కాకినాడ బయలుదేరుటకు ముందుగా మా ప్రత్యేకవిలేఖరి సర్ విజయగారిని సందర్శించెను. అపుడు వారిట్లు తెలిపిరి:—

వివాదము

"ఆంధ్రమహాసభముఖ్యసభ్యులలో కొన్ని వివాదములు కలిగినవి. ఆంధ్రులలో సంపూర్ణ యేకీభావము కలుగవలసిన ప్రస్తుతసమయములో యిట్టి అభిప్రాయభేదములు కలుగుట దురదృష్టమే.

కోరము విషయమై తగాదా

స్థాయిసంఘసభలను జరిపేటప్పుడు మధ్యలోనే మొత్తము సభ్యులలో 100కి పదిమంది సభకు హాజరుకావలెనని నిబంధన యున్నది స్థాయిసంఘసభలో మొత్తము 270 మంది సభ్యులున్నారు గనుక 27 మంది సభ్యులు హాజరు కానిచో స్థాయిసంఘసభను జరుపరూడదు. వీరు సభ జరిగెడు తేదీనరికి తమ చందాలను పూర్తిగా చెల్లించినవారుగా నుండవలెను. అక్టోబరునెల 11వ తేదీనిమచిలీపట్టణములో స్థాయిసంఘసభ జరుపబడెను. సభకు 9మంది సభ్యులు మాత్రమే వచ్చిరి గనుక ఆసభను జరిపియుండగూడదని కొందరాక్షేపించిరి. అవసరమైన పనులకొరకు ఆసభ జరుపబడెనని సమాధానము చెప్పబడెను. అటుపిమ్మట డిశంబరు 2-వ తేదీని నెల్లూరులో మరల స్థాయిసంఘసభ జరిగినది. "స్థాయిసంఘములో సభ్యులుగా వున్నవారు నాలుచందా రెండు రూపాయలను మరల స్థాయిసంఘసభ జరుగులోపున చెల్లించిన యెడల వారి సభ్యత తొలగదు" అనే తీర్మానము నెల్లూరు సభలో ఆమోదించబడెను.

సాంబమూర్తిగారి సహాయం

ఇపుడు రాజమండ్రిలో జరిగిన స్థాయిసంఘసభలో పాల్గొనుటకు వచ్చిన సభ్యులు నిన్నను నేడును యిష్టాగోష్ఠిగా చర్చించిరి. నా కీవిషయములో సహాయము చేయుదని నేడు నేను బులుసు సాంబమూర్తిగారిని కోరితిని. ఆంధ్ర దేశములో ఆంధ్ర మహాసభ వర్గాలు లంధరును సామరస్యముతో పనిచేయ గలుగునట్లు చేయవలెనని సాంబమూర్తిగారు కూడ ముఖ్యముగా కోరుచునే యుండిరి.

బందరులో జరిగినసభకు నిర్ణీతసంఖ్య సభ్యులు రాలేదు గనుక ఆసభ సరియైనది కాదు. ఆ సభలో జరిగిన కార్యనిర్వాహకుల యెన్నికలను కార్యసంఘ సభ్యుల యెన్నికలను చెల్లవు. గనుక ఆ యెన్నికలు రద్దుచేయబడెను. ఆసభను జరిపినవారు దానిని సదుద్దేశముతోనే జరిపిరని అంగీకరించబడెను.

జూలైనెల 25 వ తేదీని బరంపురంలో జరిగిన స్థాయిసంఘసభకు కూడ నిర్ణీతసంఖ్య సభ్యులు రాలేదనియును నూతన నిబంధనలు సమలు జరుపవలసి వచ్చినందున్నని రు దు కొన్ని అక్రమములు జరిగినవనియును కొందరు తెలిపిరి. ఇటుపైని యిట్టి అక్రమములు జరుగకుండుటకు గట్టిప్రయత్నము చేయబడునని నేను మనఃపూర్వకంగా ఆశించుచున్నాను.

గుంటూరు సభ

అక్టోబరునెల 25 వ తేదీని గుంటూరులో జరిగిన స్థాయిసంఘసభ యెంతమాత్రమును సరియైనదికాదని నిర్ధారణ అయినందున ఆ సభలో చేయబడిన నిర్ణయములన్నియును రద్దుచేయబడెను. గుంటూరులో యిటుల సభను జరుపుట మిక్కిలి విచారకరము.

వార్షిక సమావేశం

ఆంధ్రమహాసభ వార్షిక సమావేశములు రాజమహేంద్రవరములో 1943 ఫిబ్రవరిలో జరుగును. అంతవరకును పనిచేయుటకొక కార్యసంఘ సభ యేర్పరచవలెను. దీనిలో అన్ని మండలముల ప్రతినిధులును వివిధసంస్థల ప్రతినిధులును కూడా వుండవలెను- అని స్థాయిసంఘమువారికి నేను సూచించితిని.

నే డిచట జరిగిన స్థాయిసంఘసభలో మరల సంపూర్ణ సామరస్యము కలుగజేయబడెను. తగినవారితో కూడిన కార్యనిర్వాహకసంఘము ఏర్పరచవలెనని స్థాయిసంఘమువారు నన్నుకోరిరి. 1943 ఫిబ్రవరిలో ఆంధ్రమహాసభ వార్షికసమావేశము జరుగు ఆసభలో మరల యెన్నికలు జరుగును. ఇపుడు యేర్పరచబడిన కార్యనిర్వాహక సంఘము అంతవరకు మాత్రమే పని చేయుచుండును.

వందనములు

చాల కష్టములతో కూడిన యీ సమస్యను పరిష్కరించుటలో స్థాయి సంఘ సభ్యులందరును నాకు ఉదారభావముతో చాల సహాయము చేసినందుకు వారికి నేను వందనములను తెలుపుచున్నాను. ఇటుపైని కూడా యీ సంఘసభ్యులందరును యిట్టి ఉదారభావముతోనే నాకు సహాయము చేయుచుందురని నేను నమ్ముచున్నాను.

ప్రత్యేకాంధ్రరాష్ట్రము

ఇది మనకు చాల కష్టములతో కూడిన సమయము. త్వరలోనే యిండియాలో జాతీయప్రభుత్వ మేర్పడగల దనియును, అపుడు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సమస్యకు అధికమైన ప్రాముఖ్యం లభించగలదనియును నే నాశించుచున్నాను. ఆంధ్ర దేశీయులందరును అత్యధికమైన దేశాభిమానమును కనబరియుండవలెను. అభిప్రాయభేదములను వదలుకొనవలెను. సంపూర్ణమైన ఐకమత్యముతో కలసి పనిచేయుచుండవలెను. అటుల చేసినచో అతిశీఘ్రముగానే ప్రత్యేకాంధ్రరాష్ట్ర మేర్పడగలదు.

వేంకటపతిరాజుగారికి అన్ని అధికారములను ఇచ్చుట

నేను కాశీలో నున్నపుడు పుపాధ్యక్షులలో నొకరైన భూపతిరాజు వేంకటపతిరాజుగారు సి. ఐ. ఇ. నాస్థానమున పని చేయుచుందురు. నేను నాకు గల అధికారముల నన్నిటిని వారికిచ్చితిని. అన్ని బాధ్యతలను వహించి వారే అధ్యక్షులుగా పని చేయుచుందురు.

సర్ విజయాకు పత్రికావిలేఖరుల సన్మానము

రాజమహేంద్రవరం, డిశంబరు 18:—

17 వ తేదీ సాయంకాలము 7 గంటలకు ఇటూరివారి గృహమునందు పత్రికావిలేఖరులతరఫున శ్రీ టి. వి. శివరావు పత్రికావిలేఖరులనందరను సమావేశపరచి సర్ విజయాగారిని ఆహ్వానించిరి.

విలేఖరులందరు సర్ విజయాగారితో ఆంధ్రులకు, ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించినవిషయములగూర్చి సంప్రదించిరి. విలేఖరులు వేసిన ప్రశ్నలన్నిటికి విజయాగారు సమాధానము లిచ్చుచు తన్ను పిలిచి గౌరవించినందులకు తమ కృతజ్ఞతను వెలిబుచ్చిరి.

డా॥ వరదరాజులునాయుడు గారికి పాస్‌పోర్టు నిరాకరణ

మదరాసు, డిశంబరు 19:—

డా॥ పి. వరదరాజులునాయుడుగారు (హిందూమహాసభ) ఇంగ్లాండు పోవుటకు అనుమతి కోరుచు దరఖాస్తు పెట్టినందుకు జబాబుగ ఇండియాప్రభుత్వంవారు రిట్లు తెలిపిరి: "సి. రాజగోపాలాచారిగారు ఇంగ్లాండు పోవుటకు పదుపాయాలు కోరి నేలేదు. కావున డా॥ నాయుడుగారి లేఖలో సూచించిన అవసర మగపడదు." (యు. ప్రె.)

పెనుకొండ గగనమహాల్ కేసు

(:)

సాక్షుల విచారణ

చిత్తూరు, గుంటూరులలో అరెస్టులు

(మా విలేఖరులవద్దనుండి)

పెనుకొండ, డిసెంబరు 18:—

కడచిన అక్టోబరు నెల 26 వ తేదీ రాత్రి, స్థానికబోర్డు హైస్కూలు హాస్టలు గదియున్ను, గగనమహాల్ పైభాగమున నున్న స్కూళ్ల డిప్యూటీ యిన్స్పెక్టరుగారి ఆఫీసును తగులబెట్టినారని (1) రామచంద్రయ్య (2) శేషశయనం (3) యస్. సి. నారాయణరెడ్డి (4) విశ్వేశ్వరరావు (5) వెంకటరెడ్డి గార్లపై ఇండియారక్షణ చట్టము ననుసరించి సెక్షన్ 35 (4) క్రింద పెట్టబడిన కేసును నిన్నటిదినం డిప్యూటీ కలెక్టరు శ్రీ వి. ఆర్. కృష్ణస్వామి అయ్యర్ యం. ఎ. గారు విచారణకు తీసుకొనిరి.

సాక్షుల వాజ్మూలాలు

బోర్డు హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ కె. సి. శేషన్ గారు స్కూలు జనాన కదిరప్ప, కార్ పెంటరీ టీచరు శ్రీ బి. రామచంద్రన్ గారు సాక్షులుగ విచారించబడిరి. వీరు తమ సాక్ష్యములో, తగులబెట్టబడిన హాస్టలుగదిలో కార్ పెంటరీతరగతికి, చేసిన ప్లయివుడ్, టేక్ పలకలు, వుంచబడి యుండెనని యు, వాటి విలువ సుమారు 300 రూపాయలు అనియు, అదేగదిలో, హైస్కూలు సమాస్తాగా యుండిన శ్రీ రామశేషగిరి రావుగారి సొంతసామానులు కూడా యుంచబడి యుండెనని యు, వాటివిలువ సుమారు 150 రూపాయలు అనియు చెప్పిరి.

డిప్యూటి ఇన్స్పెక్టరు సాక్ష్యము

తరువాత స్కూళ్ల డిప్యూటీ యిన్స్పెక్టరు శ్రీ యం. లక్ష్మీనరసుగారు విచారించబడిరి. వీరు తమ సాక్ష్యములో, గగనమహాల్ పైభాగమున తమ ఆఫీసు యున్నదని యు, ఆ కట్టడము గవర్నమెంటుకు చేరినదని యు, ఆఫీసుకు వెళ్లుటకు రెండు స్టేర్ కేసు లున్నవని యు, ఉత్తరపుదిక్కున నున్నదానికి బీగము వేయబడదని యు, దక్షిణదిక్కున నున్నదానికి బీగము వేయబడునని యు, సదరీబీగము చెవి గుమాస్తాదగ్గర యుండునని యు, సుమారు 200 రూపాయల విలువగల సామానులు కాలిపోయినదని యు, ఆఫీసు పైభాగమునందు చీలికలు కలిగినదని యు పి. డబ్లియు. డి. వారు ఆఫీసు కట్టడమునకు సుమారు 800 రూపాయలు నష్టమైనదని చెప్పిరని యు చెప్పిరి. తదుపరి ఆఫీసు గుమాస్తా హెచ్. వాసుదేవరావుగారు విచారించబడిరి.

మరల విచారణ యీ నెల 29, 30 తేదీలు, హిందూపుర మహకామునందు జరుగును.

1-4 ముద్దాయిల పరముగా శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డి, వి. వి. ప్రహ్లాదరావు, పి. వెంకటరమణశాస్త్రులు, రావ్ సాహెబ్ రొద్దం రాజారావుగార్లు వాదించుచున్నారు.

పైకేసులో [illegible] మంది ప్రాణి సాక్షులున్నారు.

గుడదహళ్లి కేసు

పెనుకొండ, డిసెంబర్ 18:—

పెనుకొండ డివిజన్ కుడకశిరాలాలూకా, గుడదహళ్లి గ్రామమున జిల్లా కలెక్టరుగారి నిషేధపుటుత్తర్వులనుల్లంఘించి, 2-10-42 వ తేదీ, మహాత్మాగాంధీపటమును బండిపైనుంచి యుత్సవము చేసినారని ఈ గ్రామస్థులను (1) భీమన్న, (2) శివణ్ణ, (3) చిక్కనరసప్ప, (4) రుద్రయ్య, (5) పలూమ్మూరు సాహెబు, (6) సిద్ధలింగన్న గార్లపై ఇండియా రక్షణచట్టము ననుసరించి, సెక్షన్ 38 (4) క్రింద పెట్టబడిన కేసును నిన్నటిదినం యిచట మకాము చేసిన స్పెషల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ జి. రామిరెడ్డిగారు విచారణకు తీసుకొనిరి.

పైకేసులో 7వ ముద్దాయి అగు గంగన్న పోలీసులకు చిక్కక, 2-10-42 నుండి పరారియైయుండెను. అతడు నిన్నటిదినం తనంతతానే మేజస్ట్రేటుగారి ఎదుట హాజరయ్యెను.

ప్రాసిక్యూషన్ సాక్షులు:-(1) హిందూపురం సర్కిల్ యిన్స్పెక్టరు, జి. పి. తిరుపమ్ గారు, (2) నాగప్ప, (3) గుడదహళ్లి గ్రామం రెడ్డి చిన్నబసవేగౌడు, (4) సీతారామప్ప, (5) లింగప్ప, (6) నంజప్ప, (7) పుట్ట లింగప్పగార్లు విచారించబడిరి.

ముద్దాయిల స్టేటుమెంటుకు మరల వాయిదా వేయబడెను. 1 నుండి 6-వ ముద్దాయిలపరముగా శ్రీ బి. హెచ్. సుబ్బారావుగారును, 7-వ ముద్దాయిపరముగా రావుసాహెబు రొద్దం రాజారావుగారును వాదించిరి.

కదిరి లూటింగ్ కేసు

కడచిన 18-10-42 తేదీ కదిరిగ్రామంలో రాజా వెంకటప్పగారి కొట్టులో లూటీ జరిగిన కేసులో అరెస్టుకాబడని మరి 4 గురు మహమ్మదీయులు నిన్నటిదినం స్పెషల్ మేజిస్ట్రేటు శ్రీ జి. రామిరెడ్డిగారియెదుట తమంతకు తామే హాజరైరి. పైకేసులో మొత్తము 28 మందిపై సెక్షన్ 457, 380 ఐ. పి. సి. ల క్రిందను, మరియు ఇండియా రక్షణచట్టము ననుసరించి 38 (5) క్రిందను ఛార్జీ పెట్టబడినది.

కేసువిచారణ 28-12-42 తేదిని అనంతపురంలో జరుగును.

చావలి సూర్యనారాయణగారి అరెస్టు

గుంటూరు, డిసంబరు 18:—

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు, అఖిలభారత కాంగ్రెసు సభ్యుడు శ్రీయుత చావలి సూర్యనారాయణగారిని నిన్నటి దినమున ఇండియా రక్షణ చట్టముక్రింద మరల పోలీసువారు అరెస్టుచేసిరి.

చిత్తూరు జిల్లా రైతుసంఘాధ్యక్షుని అరెస్టు

చిత్తూరు, డిసంబరు 19:—

దేశరక్షణ చట్టపు 129 సెక్షన్ క్రింది నిషేధ కరపత్రము లుంచుకొని యుండినందుకు చిత్తూరుజిల్లా రైతు సంఘాధ్యక్షులు, పాకాల శ్రీ వెంకట్రామానాయుడుగారిని ఈ దినము పోలీసువారు అరెస్టుచేసి చిత్తూరుకు తీసుకొనివచ్చి యిరాసాయంత్రము నేలూరు సెంట్రల్ జైలుకు పంపివేసిరి.

పోలీసు కాన్స్టేబిలుపై ఛార్జి

నంద్యాల, డిసెంబరు 17:—

ఇండియా రక్షణ చట్టముక్రింద అరెస్టు చేయబడిన శ్రీయుత బి. సత్యనారాయణ (సెలవుపై నున్న పోలీసు కాన్స్టేబుల్) గా నుండి, స్థానిక జాయింటు మేజస్ట్రేటుగారి యెదుట నిన్నటిరోజున వాజ్మూలము తీసుకొనబడెను. జాయింటు మేజస్ట్రేటు వారు చార్జీలను జెట్టి కేసును 24 వ తేదీకి వాయిదా వేసిరి.

పోలీసుస్టేషనుపై దాడి

పూనా, డిశంబరు 18:—

మహారాష్ట్రమున ఖేడ్గాములో యీనెల 15 వ తేదీ రాత్రి రెండు మిక్కిలి పెద్దవు యెండుగడ్డిపేటుల కెరటో నిప్పుపెట్టిరి. అవి పూర్తిగా తగులబడెను. అందువల్ల 20000 రూపాయలు నష్టము కలిగినది.

రష్యాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

మీదను 40 జర్మను మానవులను నాశము చేసెను.

స్టాలిన్‌గ్రాడురంగం

మాస్కో, డిశంబరు 19 —

శనిరాత్రి సోవియటు అధికారులు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

డిశంబరు 19-వ తేదీన, స్టాలిన్‌గ్రాడ్ ప్రాంతమునను, మధ్యరంగములలోను మన సైనికులు యిదివర కేనైపుల పోటుగావించుచుండిరో ఆనైపులనే పోటుసాగించిరి. వెలుకీలూకీ ప్రాంతములో సోవియటుసైనికులు 300 జర్మనులను నామరూపములు లేకుండ చేసి కొంతదూరము ముందుకు వెళ్లిరి.

మరియొక ప్రాంతమున విసూనయుద్ధములో 26 శత్రువిమానములు నాశముగావింపబడెను.

మాజ్డ్ ప్రాంతములో అక్షరాజ్యపదాతిదళములు టాంకుల సహాయముతో దాడి ప్రారంభించిరి గాని మనసైనికులు వారిని మరలించిరి.

స్మాలెన్స్కు రంగం

రెజేవ్ పశ్చిమమున రష్యావారి విజయము

లండను, డిశంబరు 19:—

రెజేవు పశ్చిమమున సోవియటుసైనికులు ఒక్కగుండైనను పేల్చకుండ చాల ముఖ్యమైన జర్మనుదుర్గము నొకదాని పట్టుకొనినట్లు మాస్కోరేడియో తెలుపుచున్నది. ఎదురుమళ్లగా కొద్దిసైనికులతో దాడిగావించుచు, ఆసమయమునే రష్యావారు అడవి ప్రదేశములనుండి జర్మనులపార్శ్వమునగూడ దాడిచేసిరి. శత్రువులు అతిథీకరముగా తరుగుదాడులు గావించిరి. కాని అవి నిష్ఫలమయ్యెను. ఈ ప్రాంతములో సోవియటు సైన్యములు పోటుసాగించుచున్నవి. 400 మంది జర్మనులు చంపబడిరి. చాలసామగ్రి రష్యాసైన్యముల హస్తగతమయ్యెను.

పశ్చిమ కాకసస్సులో రష్యావారి విజయం

మాస్కో, డిసంబరు 19:—

రాయిటర్ ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు.

పశ్చిమ కాకసస్సుపర్వత పంక్తులలో, రష్యావారి నల్లసముద్రతీర పటాలాలును రక్షించుచున్న సోవియటుసైన్యము కొంతమేరలో జర్మను రక్షణశ్రేణులను నుగ్గునుగ్గు చేసినది. రెండు నెలలకు పైగా ప్రయత్నించుచుండినను జర్మనులు నల్లసముద్రమువైపున్న పట్టణమగు నవరోసిస్కునుండి ఒక్క అడుగైనను ముందుకు వెళ్లజాలకపోయిరి. ఈ రేవుపై రష్యావారు నిరంతరముగా ఫిరంగులు పేల్చుచుండుటచే ఒక్క నావయైనను ఈ రేవు ప్రవేశింపజాలక పోయెను. ఒక్కనావ యైనను ఈ రేవునుండి వెలుపలికి వెళ్లజాలకపోయెను.

బర్మాపైదాడి

(1-వ పేజి తరువాయి)

నాకలపై గూడ అధికారం వహించి పడిపించి నీటి మార్గాలను పోయిరి.

నేను తెలుపబడిన సైనికచర్య, యీసరిహద్దులందు మన సేనల రక్షణచర్యలు ముగిసి, శత్రువు పైపురోగమనపు దాడి, యిటీవల జరలు వాపెలు గారు బర్మా పోయినపుడు సూచించినది ప్రారంభమయి నటులు ఎంచవచ్చును.

మాంగ్‌డాపురము నాఫనదీ ముఖమును మన స్వాధీనం చేయుచున్నది. ఈనదీ 30 మైళ్ల ఉత్తరంవరకు నౌకలు పోవుటకు వీలుగ నుంది. కావున మిత్రసేనలను సముద్రంమీదుగా మాంగ్‌డాకు తెచ్చి, యికమీదట ఆ క్యాబుపై దాడిసాగించుటకు వీలగును. చిటగాంగ్ నుండి మాంగ్‌డాకు మిలిటరీరోడు నిర్మాణ వేయబడినది.

బర్మా - ఇండియా సరిహద్దు గీతనాఫ్ నదిముఖంమీదుగ పోవున్నది.

బుతిడాంగ్ పురము మాంగ్‌డాకు తూర్పున నున్నది. రెండింటికి రోడ్డు, చిన్నరైలు మార్గము, (3/4 మైలు టన్నెలు మార్గము) గలవు. మాయూనది, నాఫనదివలెనే 30 వరకు నౌకాయానమునకు వీలుగనుంది. వీని పైగూడ రాయలువిమానాలు దాడిచేసినవి.

ఫేనీదాడి వివరములు

ఫేని (బెంగాలు), డిశంబరు 17:—

ఫేనిపురంపై 16 వ తేదీన జరిగిన దాడియందు జపానువిమానాలు కనీసం మూడు నాశనమయినవి. మనవి నాల్గు నష్టమయినవి. కాని సైనికులు భద్రముగా నున్నారు- అని ప్రకటించబడెను.

ఫేనిపై దాడి జరుగుట కిదియే ప్రథమం.

పత్రికల సంపాదకుల స్థాయిసంఘసభ

బొంబాయి, డిశంబరు 19:—

నేడు ఉదయమున 11½ గంటలకు మరల పాత్రికేయుల సంఘము స్థాయిసంఘసభ ప్రారంభమైనది. వేర్వేరు సంఘములకు సంబంధించిన విషయములన్నిటిని చర్చించి పరిష్కారమునకు సిద్ధపరుచుటకు సభ్యులందరు వుపసంఘము నేర్పరచిరి. దీనిని అధ్యక్షులు యిండియా దోరతేనమునకు పంపించును.

21-వ తేదీ సోమవారమునాడు సాయంకాలము 5 గంటలకు మరల స్థాయిసంఘసభ జరుగును.

చీఫ్ ప్రెసిడెంట్ యిజరు బి. జే. కిర్భవరుగారు నేటి సభకు వచ్చిరి. వీరు నేడు సాయంకాలము బొంబాయినుండి ఢిల్లీ వెళ్లిరి.

ట్యునీషియా యుద్ధం

(1 వ పేజి తరువాయి)

మొదటివారి యిచే తెలియుటం॥ ఎల్ అలామీన్ వద్ద అష్టమసైన్యము ఆక్సిసుసైన్యాలు ట్రిపోలిటానియాలో పనిచేయుటానికి సిద్ధంగా ఉన్నారనిన్ని, అందుచేతనే ఇటాలియనులు ట్యునీషియా చేరగలిగిన్ని తెలుస్తుంది. ఎల్ అలామీనులో జర్మను మిత్రులు తమను వదిలేసినట్లే ట్రిపోలిటానియాలో గూడా వదిలేస్తారేమో అని ముందుగానే దాన్ని ఖాళీ చేస్తున్నట్లుగా గూడా అనుకొంటున్నారు.

పహారా చర్యలు

ట్యునీషియాలో నేలమీద కొద్ది పాటి పహారా చర్యలు నేనలఘర్షణ తప్పితే యేమిన్నీ యుద్ధంలేదు.

ట్యూనిస్ బిజర్టా లపై దాడి

నిన్న బిజర్టా రేవుపై మరొక పెద్ద బాంబర్ల దాడి జరిగినట్లు శనివారం రాత్రి ఉత్తరాఫ్రికా ప్రధాన కార్యాలయప్రకటనలో గలదు.

కలగలుపు గుడ్డతునకల బంగీలు
ఇప్పటికప్పుడే అర్డర్లు బుక్కుచేయబడిన మా ఖాతాదార్లకు, చంతులవారీగా సరఫరా చేయుచుచున్నాము. అన్నిరకాల గుడ్డలకు గిరాకీ ఎక్కువగుటవల్ల ధరలు రోజురోజు పెరిగిపోతున్నవి. కాబట్టి, యెంతయెక్కువ సరకు నిల్వచేసుకుంటే అంతలాభాలు పొందవచ్చునని మా ఖాతాదార్లు, వర్తకులకు సలహా యిస్తున్నాము. మేము ప్రస్తుతం సప్లయిచేయగల సరకు యీ దిగువ తెలియపర్చబడినది. మీ అర్డరు యిప్పుడే పంపుకోండి లేకున్న.....
అన్నివిధాల నమ్మకంగా వుండటానికి మా పేరే గ్యారంటీ.
ప్రత్యేక మిక్సు నెం. 9080: ఇందులో, జార్‌జెట్, డిక్-కి-పియాన్, కాటిన్, క్రేప్, చొక్కాగుడ్డలు, కోటుగుడ్డలు, వాయిల్, జాఫర్, చిన్‌ట్జు, ట్విల్, లాంగ్‌క్లాత్తుదగ్గరా శుభ్రమైన పెద్దనీల్కు, నూలుతుంపులు ఉండును. చీరలు, నూటుగుడ్డలుకూడ వుండును. 2 మొదలు 20 x ll తుంపులు 200 పౌనులు రు. 805/- 100 పౌనులు రు. 404/- 50 పౌనులు రు. 208/-, 20 పౌనులు రు. 85/-.
ఎం. బి. ప్రత్యేక నూలుమిక్సు నెం. 9083: ఇందులో పాప్లయిన్, చిన్‌ట్జు, చొక్కాగుడ్డలు, కోటుగుడ్డలు, వాయిల్సు, జాఫర్, ట్విల్, లాంగ్‌క్లాత్తు, మస్లిన్, అన్నిరకాల జాఫర్లు, మంచిరకాలు, 2 మొదలు 20 x ll ల పొడవుగల తుంపులు, కేవలం నూలువిమాత్రమే వుండును. 200 పౌన్లు రూ. 685/-, 100 పౌనులు. రూ. 344/-, 50 పౌనులు. రూ. 173/-, 20 పౌనులు. రు. 70/-.
కాటన్ క్రేడ్ మిక్సు నెం. 9085: ఇందులో డ్రిల్లు, జిన్, షీటింగుగుడ్డ, మలేషియా మొదలగు గుడ్డలేగాక నెం. 9083 లోని నూలు తుంపుగుడ్డలుకూడా వుండును. 250 పౌన్లు రూ. 730/-, 200 పౌనులు రూ. 585/-, 100 పౌనులు రూ. 294/-, 50 పౌనులు. రూ. 148/-, 25 పౌనులు. రూ. 75/-.
మరా:—అర్డరుతో మొత్తము విలువలో 4-వ వంతు అడ్వాన్సుగా పంపవలెను. అది లేనిదే అర్డరు సప్లయిచేయబడవు. మిగిలినది వి. పి. పి. లేక బ్యాంకు ద్వారా వసూలుచేయబడును. అర్డర్లన్నీ చేరిన వెంటనే పంపబడును. సరకుల నిల్వనుబట్టి యుండును. ధరలు బజారు మార్పులనుబట్టి యుండును.
MAISHI BROS.,
Whole Sale Merchants, 418, Kalba Devi, Bombay 2.

స్త్రీలకు కుసుమవ్యాధి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భాశయసంబంధమయిన వ్యాధులు
సుందరి సంజీవని
(ఎనుగ మార్కు)
వాడినచో అమోఘముగా గుణమర్పబడును.
వెల:—నీసా 1-కి రూ. 1, 3 సీసాలు రూ 2-10 అం.
మకరధ్వజ వటి
(బంగారు మిళితమైనది)
ఇంద్రియస్ఖలనము, స్వప్నస్ఖలనము, పురుషత్వహీనత, వీర్యముల బలహీనతకు శ్రేష్ఠమయినదిగా గుర్తింపబడినది.
వెల:—30 మాత్రల సీసా ఒకటికి రూ. 3.
UNJHA PHARMACY
ఉంఝా ఫార్మసి
గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2,
ఫ్రాన్సు సిటీ, ఉంఝా.
ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో.,
ట్రంక్‌రోడ్. నెల్లూరు.
మరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కోరువారికి ధరలు జాబితా ఉచితము.

విచార మెందుకు?
"బాంబే లైఫ్" పాలిసీలు
ఇండియాలో ఏ. ఆర్. పి. పనివారలలో సహాయానన్నంది సివిలియనులకు విమానదాడి వలనగాని లేక శత్రు యితర చర్యలవలనగాని కలుగు మరణములకు రక్షణ యిచ్చును.
ప్రతినిధిగా పనిచేయుటకుగాని ఏజంటుగా చేరుటకుగాని
బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్
పూర్తి వివరములకు వ్రాసి కనుగొనుడు:
కోచ్‌కార్ బ్రదర్సు లిమిటెడ్,
భారత సంస్థానములలో సహా దక్షిణ ఇండియాకు చీఫ్ ఏజంట్లు.
మద్రాసు బ్రాంచి ఆఫీసు.
శేవా పేట్, (శేలం)
లేక దీనుని యే ఆఫీసుకుగాని వ్రాయగలరు.
మెంగుళూరు, ఉడిపి, బెంగుళూరు, తిరువేంద్రం, కాలికట్, బొంబాయి.

ఉచితము ఉచితము



6 గుళ్ల రివాల్వర్లు
లైసెన్సు
అవసరము లేదు

ఆటోమాటిక్ రిపీటర్

కొంగలను, మృగములను డడిపించుట కు యోగపడును. తంటాలు పెట్టకుండా 6 మార్లు, అసలు రివాల్వరుకు మల్లేనే పేడుకులా టి ధ్వనితోను, రవ్వలతోను పేలుతుంది. అడవిమృగాలను, పిట్టలను బెదిరించటాని కుపయోగపడును. అవసరానికి ప్రతి యింట్లోను ఒకటి వుండటం మంచిది. లైసెన్సు అక్కరలేదు. నెం. 7777 వెల రు. 4/8/- 35 పాట్లు ఉచితము. నెం. 8888 వెల రు. 5/13/- 45 పాట్లు ఉచితము. నెం. 9999 వెల రు 6/12/- 50 పాట్లు ఉచితము. అధికంగా 400 పాట్లు రు. 3/-లు. రెట్టు కేసుతో రు. 0-12-0 నూనె రు. 1/12/ పోస్టేజి వేరు.

ఉచితము: ప్రతి పిస్టలుతోను ఒక డజను లండన్ స్యూగోల్డు, ఉచితంగా యివ్వబడును. ఒకేసారి రెండు పిస్టల్సు కొనేవారికి 3 డజనా లండన్ స్యూగోల్డు పంపబడును, పోస్టేజి లేదు. 1 (2-124)

LONDON C. COMPANY
Post Box No. 765 (A. P. M.) LAHORE (India).

ఇదిమంటపెట్టు
తామరగా
మారునా?

జాంబక్ మీ చర్మ వ్యాధులను మాన్పును.

గజకజ పెట్టుమచ్చలు, గరకైన మచ్చలు తామరకు ప్రారంభ దశ. అందుచేత మంటగా నుండిన ఆశీర్ధ్యచేయక ప్రతిదినము జాంబక్ వాడుడు. జాంబక్ లో యాళికల నూనెలు మీ రక్తనాళములలోనికి యింకి, శాంతను, వాపును యెరుపు దనమును నివారించును. జాంబక్ విషక్రియలను రూపుమాపి, మచ్చ లేకుండ మార్చును. మందుల వర్తకులందరివద్ద రు 1/- రూ 2-4-0 కు దొరకును-జాంబక్ సబ్బు రూ. 1/- జాంబక్ పౌడరు రు 1/- ఏజంట్లు:—
మెసర్సు దాదా అండు కో. పి. టి. మద్రాసు.

ZAM-BUK
జగత్తులో అద్వితీయమైనది.

రమణవిల్లాసిని నవుంపకత్వరోధి! అమృతతుల్యమగు!
ఎ. పి. యాకుతి

నవయౌవనము, దేహస్వాస్థ్యము పటుత్వము చేకూర్చు దివ్యౌషధము, రక్తమును పరిశుభ్రపరచును. ధాతుపుష్టి కలిగించును. క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును. వివాహితులకు సంతృప్తి, అనందము కలుగజేయుటకై ఇందు గలదు. సీసా వెల రు. 10/-

మదనమంజరీ ఫార్మసీ, 194, వైనాబజారురోడ్డు, మదరాసు.

కర్నూలు:—శ్రీ. యస్. కోటిశ అండు సన్సు; నెల్లూరు:—ది అర్యక్ఫార్మసీ, ట్రంకురోడ్డు.
రాజమండ్రి:—తత్త్వరదాస్ అండు కో, సెబుకిరోడ్డు. బెజవాడ:—త్రినివాస్ మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు

ఈ యన

ఒక్కడే వారి కుటుంబములో అర్జనపరుడు. అతడు చిరంజీవియై, మంచి అదృష్టవంతుడుగా నుండవలెనని మేము కోరుచున్నాము. కాని ఇప్పుడు పరిస్థితులు అస్థిరముగా నున్నవి. అతని కేమైన సంభవించినచో ఆయన కుటుంబమును చూచువారెవరు?

ఆయన భీమా చేసికొన్నచో

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీవారే.

నేషనల్ ఇన్సూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
7, కౌన్సిల్ హౌస్ వీధి, కలకత్తా.
మద్రాసుబ్రాంచి: 462 వైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడు, మదరాసు.

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

డిసంబరు 21 వ తేదీ మొ॥ డిశంబరు 27 వ తేదీ వరకు వారఫలితాలు

(లగ్నఫలములను, జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు.)

గ్రహస్థితి

రవి, శుక్ర, బుధులు (ధనుస్సు). చంద్రుఁడు, (వృషభ, మిథున, కటక, సింహములు,) కుజుఁడు, (వృశ్చికం), గురువు (ధనుమీనం) శని, (వృషభం) 22, పూర్ణిమ, 24 గురుచంద్ర, సంయోగ.

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి

పట్టు, ఉన్ని, కొంతతగ్గును. ప్రత్తి శుక్ర గురువులు ఎదురునడుచుచే ప్రోత్సాహకరముకాదు. స్పెక్యులేటర్లస్థితి క్లిష్టముగ నుండును.

బంగారు - వెండి

రవి, గురువుల ఎదురు చూడకయేగాక గురు మిథునప్రవేశమువలన బంగారు కొంత ప్రోత్సాహము తగ్గియుండును. వెండి 23 నుండి కొంత ప్రోత్సాహమును పొందును. వ్యాపారము క్లిష్టముగ నుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

పాలుధాన్యములకరవు తప్పును. ధర 23 నుండి కొంత తగ్గును. నూనెధాన్యము (ఆవనెలు, ఆముదములు, వేరుశెనగలు) నిలచియుండును. కారపువస్తువులు పెరుగును.

శుభముహూర్తములు

25 తేదీ రాత్రి 8-40 గం. లకు పుష్యమీ నక్షత్రయుక్త కటకలగ్నమునకు రహితము. (పృథుసుబ్బరాయుడు)

లగ్నఫలవంతులు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో భాగ్యాధిపతి అర్థాష్టమం నుండి తొలగుటవల్ల కొంతకు కొంత మేలుగానే యుంటుంది. వారాంతంలో 25 నుండి శక్తికి మించిన శ్రమ కడవలసివస్తుంది. ఫలితం విషయమై భగవంతుని దయకు వదలి, మీ మేధాశక్తులను, వినియోగించండి. పేరు ప్రతిష్ఠలు కలుగుతవి. ఉద్యోగవృత్తుల్లో శ్రమ, మిత్రులతో, కుటుంబంలో భేదాభిప్రాయాలు కలగొచ్చు. 21 నూటపార్లు, తప్పొప్పు 26 తల్లికి అనారోగ్యం శ్రమ

వృషభం

[కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

మంగళ ద్వితీయంలోకి గురువు వక్రంగానైనా చేరడంవల్ల మీ పరిస్థితుల్లో కొంత అనుకూల మార్పులు ఏర్పడుతవి. పరికించి చూడి బంధుమిత్రులతో అభిప్రాయభేదాలు వదలడానికి యత్నకార్యాల్లో తాత్కాలిక ఆటంకాలు తప్పకోడానికి అవకాశం ఏర్పడుతుంది. సార్వత్రయత్నం, చదువు బాగాసాగుతవి. ప్రయాణం 21 తర్వాత వద్దు. నూతనయత్నం 25 నుంచి లాభకరం

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

గురువు లగ్నంలో చేరినా ఈవారంలో మీరు మీ యత్నకార్యాలను కడుమెలకువతో ముందువెనుకలు చక్కగా చర్చించి జరుపడం అవసరం. చిన్న ప్రయాణం 23, 24 లో లాభిస్తుంది. ఇతరుల సలహా తప్పుదారి తీయవచ్చు. వృత్తి వ్యాపారాలు కొంతలాభిస్తవి. చదువు బాగా సాగుతుంది. ప్రతికూలతలు రాజీకిరావచ్చు. స్పెక్యులేషన్ వద్దు 20 ఖర్చు. 23 సరదా, 25 తలనొప్పి, జలుబు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో మీరు మీ వృత్తి వ్యాపారాలను కడు జాగ్రత్తతో జరుపవలసిన అవసరం ఏర్పడుతుంది. సాహసించి యత్నకార్యాల్లో త్వరపడి ముందుకు పోవద్దు. వృత్తివ్యాపారాలు ఉత్సాహంతో జరుపలేక పోతారు. ప్రయాణం వారాంతంలో కాని సాగదు. సాగస్వతయత్నం, ఆధ్యాత్మికదృష్టి తగ్గుతుంది.
21 శుభవార్త, శత్రువిజయం.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1 పాదం)

ఈ వారంలో గ్రహస్థితి ఆరోగ్య ఆర్థిక పరిస్థితుల్లో మేలుగానే కాన్పిస్తుంది. కాని అనవసర ఆందోళనకు గురియౌతారు. ముందుపరిస్థితులు ఎట్లానాయని చింత తగులుతుంది. ధైర్యంతో మెలగండి. అన్నివ్యవహారాలు క్రమేణా సర్దుబాటు అవుతవి. ప్రయాణంసాగదు. నూతనయత్నం 25, 26 లలో మాత్రం వద్దు.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో చాలకాలంగా కాక నిలచిన వ్యవహారాలు సర్దుబాటు చేసికోగలుగుతారు. డబ్బును గమనించి వెచ్చించండి. నెనుకక్లిష్టపరిస్థితులు కాన్పిస్తున్నవైనా తాత్కాలికంగా యేదోభయం మనస్సును ఆవరిస్తుందికాని తప్పక కలుగుతారు. ప్రయాణం సాగదు. సోదరులకు ఆరోగ్యం తగ్గుతుంది. 22 కార్యజయం.

తుల

(చిత్త 3, 4 పాదాలు; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ద్వితీయంలో కుజుడు తాత్కాలికంగా పరిస్థితుల్లో కొంతఅలజడి కలిగించినా తృతీయభాగ్యాల్లో శుభబలం పరిస్థితులు అనుకూలంగా ఉంచి కొంత మానికలిగిస్తుంది. కుటుంబంలో కొంత అభిప్రాయభేదం, భార్యతో కీచులాట కొంత కలుగుతుంది. ప్రయాణం 21 తర్వాత సాగదు. స్పెక్యులేషనువద్దు. బిడ్డలఆరోగ్యం వృద్ధి అవుతుంది.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో ఆరోగ్యపరిస్థితులు బాగాయున్నా అనవసర కర్చుకు లోనవుతారు. అనుకున్నంత త్వరగా కాకపోయినా యత్నకార్యంలో జయం చివరకు మీదే! ఇతరుల సలహాను లక్ష్యం చేయకుండేనే మేలు కలుగుతుంది. భార్యాబిడ్డల ఆరోగ్యం బాగాయుంటుంది. ప్రయాణం 21 లాభకరం. స్పెక్యులేషన్ లాభిస్తుంది. 21 తమాషా, కులాసా; 22, 23, జలుబు, దగ్గు.

ధనుస్సు

(మూల,పూర్వాషాఢ,ఉత్తరాషాఢ 1పాదం)

గ్రహసంచారం చిత్రమైంది. ఈవారంలో లగ్నసప్తమాల్లో శుభబలం యున్నా లగ్నసప్తమాధిపతుల ఎదురుప్రయాణంవల్ల ముఖ్యంగా లగ్నంటిలోకూడా కడు జాగ్రత్తతో యుండండి. నమ్మినవారు మోసంచేస్తారు. వ్యాపార పరిస్థితులు క్లిష్టంగా యుంటై. ప్రయాణంమాత్రం లాభకరం. శత్రువిజయం, పరోపకారం చేయకలుగుతారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3, 4; శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

గురువు పంచంలో చేరాడని మీరు ఏమీ చింతించకండి. మీ వృత్తి వ్యాపారాలు, ఉద్యోగస్థితి మేలుగా యుంటవి. ఆర్థికపరిస్థితులు సర్దుబాటుచేసికో కలుగుతారు. పవిత్రమైన ఊహాలు కలుగుతవి. బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలు సర్దుబాటు అవుతవి. స్థిరస్థితి పరిష్కారం లాభకరం. ప్రయాణం సాగదు.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు; శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో పంచమాలాభాల్లో గ్రహబలంవల్ల యత్నకార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతై. వ్యాపారం లాభిస్తుందికాని సాహసించలేకపోతారు. ప్రయాణంమాత్రం సాగదు. డబ్బుకక్కుర్తి తగ్గుతుంది. ఆస్తిపాస్తుల పరిష్కారం మిత్రుల ద్వారా జరుపకలుగుతారు. చదువు సాగుతుంది. సమాజంలో పేరుకలుగుతుంది.

మీనం

(పూ॥భాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర రేవతి

లగ్నాధిపతియైనా గురువు అర్థాష్టమంలో మంచివాడుకాడు. కాని భాగ్యరాజ్యాల్లో గ్రహబలం మీరు మీ యత్నకార్యాలను ఉత్సాహంతో జరుపడానికి అనుకూలిస్తుంది. త్వరపడి యేకార్యము చేయరు. కాని, అనవసరసందేహాలకు గురియగుతారు.

22, 23, అధికార్లతోవాదం. ఉద్యోగశ్రమ.

రాష్ట్రంలో ఆహార పదార్థాల ఎగుమతికి పర్మిట్లు

మద్రాసు, డిసెంబరు 17:—

చెన్న రాష్ట్రంలో ఆహారపదార్థాలు సముద్రము ద్వారా ఆయా ప్రాంతంవారు బెజవాడ, తంజావూరులలో గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్లకు పర్మిట్లకు వ్రాసుకోవచ్చు. జొన్నలు పప్పుధాన్యాలకు ఆయా జిల్లా, కమర్షియల్ టాక్సు ఆఫీసర్ల నుండి పర్మిట్లు తీసుకోవచ్చు. ధాన్యం, బియ్యం విషయాల్లో మటుకు సముద్రంపై ఎగుమతికి పై ఆఫీసర్ల జ్యూరిస్‌డిక్షను దాటి పర్మిట్లు ఇవ్వబడవు.

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సికా మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణమగలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ పాట్నా సిటీ. "దీనికి సరియైనమందు లోకములో వేరేలేదు." "హకీమ్ ఎ.ఎచ్. కాన్ జహంగిర్ బాదా" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు కలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు ప్రత్యక్షమగు గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును సుఖమునందు వర్ధిల్లు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటన చేస్తాను. పుంస్త్వమును గోలుపోయి, వేలకొలదిరూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము కలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను.

గ్యారంటీ:
ఈమందునే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:
నరముల బలహీనత, నపుంసకత్వము, కొందలగు వ్యాధులకే ఉపయోగించ దగినదిగా మేహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మనిషి శక్తిని అభివృద్ధిపరచును.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/-
పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

విశదములకు, Manager,
DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, PUNJAB.
దరుల్ - షాఫా గొలియాన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

రాయలసీమ పండిత పరిషత్తు

హిందూపూరులో ఏర్పాటులు

హిందూపురము, డిసెంబరు 16:—

చతుర్థ రాయలసీమ పండిత పరిషత్తు సమావేశము హిందూపురమునకు ఆహ్వానింపబడినది. ఆహ్వానసంఘ మేర్పడి అందుకు అధ్యక్షులుగ శ్రీ టి. వి. వరదాచారిగారి నెన్నుకొనడమైనది. మహాసభకు అధ్యక్షులుగా శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారి నెన్నుకొన్నారు. ప్రారంభోపన్యాసము నొసగుటకు శ్రీ ఎన్. రాఘవాచార్యులు ఎం. ఎ., గా రంగీకరించినారు. పుస్తక ప్రదర్శనం ప్రారంభించుటకు శ్రీ కె. వి. రెడ్డి బి. ఎస్. సి. (ఆనర్సు) గారు విచ్చేయుదురు. సారస్వత సమితికి అధ్యక్షులుగా శ్రీ గాల్లపల్లి అనంతకృష్ణ శర్మగారుండుగు. సదరి ప్రారంభోపన్యాస మొసగుటకు శ్రీ పి శ్రీనివాసాచార్యులు ఎం. ఎ., పి. హెచ్. డి. గారు విచ్చేయుదురు. ఆహ్వాన సంఘ సభ్యత్వపు రుసుము రు 1 నూ॥ గ్రు॥ నిర్ణయింపబడినది. ఆహ్వాన సంఘ కార్యసంఘ సభ్యులు 12 మంది ఏర్పడినారు మహాసభ డిశంబరు 28 29 తేదులందు జరుపునట్లు నిర్ణయింపబడి అందుకవలసిన ఏర్పాట్లు ఆహ్వాన సంఘమువారు చాల చురుకుగ చేయుచున్నారు. (స్వ. వి)

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
రు 1 కి రూ 30.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

జాగ్రత్త!

దగ్గు, శైత్యములను నేడు అశ్రద్ధచేసిన రేపు అని చాలా బాధపెట్టును. తరచుగా ఆస్త్మమోనియా, ఫ్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు నూచనలు. దగ్గు శైత్యములరాకుండ ముందుగానే జాగ్రత్తగా నుండుడు. అని వచ్చినపుడు అశ్రద్ధ చేయవద్దు. మంచిమందును తీసుకొనుడు.

కాసబిన్
దగ్గు, శైత్యములకు
శ్రేష్ఠమైన మందు.
శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY.
మద్రాసు ఏజంట్లు:
యన్. వేశాయి గౌండర్ & కో,
17, పైలట్సురోడు, కీల్పాకు.

భారతదేశ ప్రఖ్యాతసబ్బు

వత్తి చిన్న ఆకారంలో కూడ కొరకును.

సం. 1. సం. 2
'వత్తి'. కాండల్
లిండ(సీం)ఫ్యామిలీ
టర్కిష్ బాత్
షేవింగ్ స్టిక్
షేవింగ్ 'కాండ్'

నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైన దనియు, జంతువులకొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

గోద్రెజ్ వత్తి
(గోద్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ)
టాయిలెట్ సబ్బులు
గోద్రెజ్ కంపెనీ లిమిటెడ్,
బొంబాయి (పి. బాక్సు నం. 1).

బహిష్టు, గర్భము ఏ కారణంచే కైనను 4, 5, మాసములలో ఆగిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావమైనను, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0

సంతాన నిరోధము "శక్తిని" గర్భస్రావము, ఆరోగ్యమును, దీర్ఘకాల శక్తిని ప్రసాదించును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- పోస్టేజి రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయబడును.

ఉబ్బసం. వ్యాధికి "అస్థాల్" ప్రత్యక్షమైనది. ఖరీదు రు 2-8-0 ఎ. పి. పోస్టేజి 8 అ.

KAVIRAJ R. CHAKRAVARTHY,
4, Debendra Ghosh Road (A.P.M.) Calcutta.
Phone South 308.

12 వ ఆంధ్ర రాష్ట్ర సహకార మహాసభ

శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డిగారి అధ్యక్షతక్రింద డిసెంబర్ 26, 27 తేదీలు తిరుపతిలో జరుగును. ప్రతినిధులు విచ్చేయ ప్రార్థన.

తిరుపతి 18-12-42 } (Sd.) పి. ఎస్. గురవారెడ్డి, ఆహ్వానసంఘ కార్యదర్శి తాత్కాలికాధికారి.

FREE!! Gold Talisman (Govt. Registered) given by a sage in the palace of a Maharaja. Infallible cures any disease and fulfills desires.
SHAKTI BHANDAR (Regd. 1928)
P. O. Auliabad (Sylhet) Assam.

రు. 1,000 ల పంపెము
అత్యద్భుత పరిశోధన
మ్యాజిక్ ఉంగరము

ఈ ఉంగరము మ్యాజిక్ ఆకర్షణశక్తిచే కనిపెట్టబడినది. దీనిని ధరించువారికి అన్నిట్లో జయంకలుగును. [illegible] నుండి అనాయాసముగ [illegible] పొందును. వ్యాపారం, ఉద్యోగం, [illegible] జయం పొందుతారు. జీవితంలో [illegible] రక్షగా వుండగలదు. 2 (2-118)

ఖరీదు రు. 1-15 పోస్టేజి [illegible]
పనిచేయునిచో మరియు [illegible]
MOHANI BHANDAR
(A. Pt.) P. B. 233, Lahore.

ఒక మంచి సలహా

తప్పక చదవండి

పాఠకులు యీపత్రికను తమ స్నేహితులకు, బంధువులకు, ప్రక్కయింటివారికి చూపించి యీ ఔషధయోగమును పిన్నలకు, పెద్దలకు, బీదలకు, భాగ్యవంతులకు యెల్లరకు తెలియునట్లు చేయవలసినదని ప్రార్థన. అట్లు చేయుటంవల్ల మీరు మీ మాతృభూమికి యెంతో సేవచేసినవారగుదురు.

నేను ఒక గౌరవకుటుంబీకుని పుత్రుడను. నా యౌవ్వనదశలో బాల్యచేష్టలవల్ల యెన్నో వ్యాధులకు గురైనాను. కృత్రిమ ప్రకటనదారులచే, పత్రికలలో అతి చాతుర్యముగా ప్రకటింపబడు నిరుపయోగకరమైన ఔషధములకు రహస్యముగా బ్రానితిని. ఆశలన్ని కరులుకుని చావుకు సిద్ధమైనాను. కాని అదృష్టవశాత్తు నేను వ్యాపారంపైన కాశ్మీరంవెళ్లుట తటస్థపడింది. ఒకనాడు సాయింత్రం శ్రీనగరానికి రెండు మైళ్లదూరమున్న ఒకకొండప్రక్కనకు షికారు వెళ్లాను. అక్కడ, జుట్టుజడలు కట్టిపోయిన ఒక మహాత్ముణ్ణి చూడటం తటస్థపడింది. చలికి వణుకుతున్న నా అస్వస్థతిని చూచి నాకన్న జబ్బేమిటో చెప్పమని అతిజాలిగా అడిగాడు. యెన్నాళ్లగానో దాచిన రహస్యాన్ని ఆయనకు చెప్పేశాను. అంత నా మహాత్ముడు నన్నాతని కుటీరానికి తీసుకువెళ్లి ఒక ఔషధయోగాన్ని చెప్పాడు.

భగవంతుడే సాక్షి

నేను ఆ ఔషధయోగాన్ని చరణీయంగా బలర్ధకౌషధపు మాత్రలను, వజ్రసతైలమును తయారుచేసితిని. ఒక్కవారం వాడేసరికి నాకు నయమైనది. ఈ కొద్దిరోజుల చికిత్సవల్లనే నేను నిగ్రహించుకో లేకపోయాను. కాని, ఆ మహాత్ముని బలవంతంవలన పూర్తిగా 15 రోజులు పుచ్చుకున్నాను. దాంతో నాలో కొత్తయౌవ్వనం రేకెత్తింది. నాకు యీ జబ్బు గనక నయమైతే మానవకోటి శ్రేయస్సుకై సేవ చేస్తానని యీ ఔషధయోగం నేను తీసుకుపోటప్పుడు ఆ మహాత్మునకు వాగ్దానమిచ్చాను. నా వాగ్దానం ప్రకారం యీ ఔషధాన్ని ఇండియాలో ప్రతిమారుమూలకూడా ప్రచారంచేయుచున్నాను. నపుంసకత్వము, బలహీనత, అతిమూత్రము, నరాల బలహీనత మొదలగు వ్యాధులను కనికట్టువలె యీ ఔషధం నివారిస్తుంది. కొద్దికాలంలోనే మంచి ఆరోగ్యాన్ని, సత్తువను చేకూరుస్తుంది. వృద్ధాప్యంలో, యౌవన సౌఖ్యాన్ని అనుభవింపగలరు. యే ఋతువులో నైనా సేవించవచ్చును. దీనిలో హానికరమైనవిగాని లేక మత్తుపదార్థములు గాని లేవు.

15 రోజులకు సరిపోవు ఔషధం వెల:
కాశ్మీర మాత్రలు ... రూ. 5/-/-
కాశ్మీర మర్దనతైలం ... రూ. 3/-/-

నేను వైద్యశాస్త్రిగానూ, యిది నాకు వృత్తిగానూ యీ ఔషధం నన్ను మృత్యువునుంచి రక్షించింది. మహాత్ముడు చెప్పినట్లు, యీ ఔషధం మీద ధనం సంపాదించటం నాకు ఘోరమైన పాపం. అడ్రసు:—

B. MULK RAJ ANAND,
P. B. 165, (A. P. M.) Lahore.
10-2-124)

మోటారు యింజనీర్లు

రాయల్ యిండియన్ నేవీలో యుద్ధమున్న పర్యంతమున్నూ తరువాత ఒక సంవత్సరమువరకున్ను మోటారు యింజనీర్లు III, IV, V ల ఉద్యోగములకు ఖాళీలున్నవి. సముద్రములో పోవు మోటారుదళమునకు యింజనీర్లుగా పనిచేయవలెను. పెట్రోలు యింజనుబండ్లనుగాని, పడవలనుగాని, డీజెల్ యింజనులనుగాని నడుపుటలోను తనిఖీచేయుటలోను అనుభవమున్నవారే దరఖాస్తు చేయవలెను. ఉద్యోగనియామకమున జీతము:—

రేటు.	నెలకు స్థిరమైన జీతము రు.	నెలకు యుద్ధసమాదముల డబ్బు రు.	నెలకు మొత్తము రు.
ఎం. యి. V	62/8	37/8*	100/-
ఎం. యి. IV	93/12	56/4*	150/-
ఎం. యి. III	125/-	75/-*	200/-

ఉచిత భోజనము, వసతి, యూనిఫారము

* నేలమీద యున్నప్పుడున్ను, సముద్రముమీద యున్నప్పుడున్ను యివ్వబడును. కలవుమీదగాని, నేలమీద ఆస్పత్రిలోగాని ఉన్నప్పుడు యీ మొత్తము యివ్వబడదు. హెయ్యర్ గ్రేడ్ ప్రమోషనుకు అవకాశము కలదు. అపుడు ఎక్కువజీతము రు 800/- లు యివ్వబడును. అయితే అట్టి ప్రమోషను అభ్యర్థిని స్వంత తెలివితేటలమీదను, అభివృద్ధిమీదను ఆధారపడియుండును.

దరఖాస్తులపై "మోటార్ యింజనీర్లు" అని వ్రాసి సమీపమునన్నున్న టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసరుకుగాని లేక దిగువ అడ్రసుకుగాని పంపుకొనవలెను.

డైరెక్టర్ ఆఫ్ రిజర్వ్స్ (హెచ్. ఓ.)
నేవీ ఆఫీసు,
విటాల్ హౌసు, బొంబాయి.

G. D. 27

ఆ మెల్యుకోరియాతో

బాధపడుచుండెడిది

అందుచేత ఆమె యౌవ్వనమంతా పోయింది. వయసుకు యువతియైనా, ముసలమ్మవలె నడుం వంగిపోయింది. ల్యుకోరియా అతి భయంకరమైన వ్యాధి. ఈ వ్యాధిచే బాధపడు స్త్రీ యొక్క యౌవ్వనము, జీవితము మిక్కిలి అపాయస్థితిలో నుండును. నడుము, ఒళ్లునొప్పికలిగి బహిష్టు రోజులలో బాధపడును. అందుచే ల్యుకోరియాకు వెంటనే చికిత్సచేయాలి.

ఈ బాధను సులభంగా పోగొట్టవచ్చును. "రాక్"ను ఒక సీసా వాడండి. వాడటం ప్రారంభించిన మూడోరోజుకు జలస్రావం కట్టుతుంది. అది వాడాల్సినన్నాళ్లు వాడేసరికి ఆ జబ్బు పూర్తిగా నయమౌతుంది.

"రాక్" సీసా 1-కి రూ. 3/-

పోస్టేజి రు. 0-7-0 వేరు.

ఆర్డర్లు ఈ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. (2-94)

LADY DOCTOR, ZENANA DAWAKHANA,
C. D. T. Post Box, No. 34, DELHI.

గుంటూరు ఉపాధ్యాయుల కష్టాలు

డైరెక్టరువద్దకు రాయబారం

గుంటూరు, డిశంబరు 18:—

ఆంధ్రరాష్ట్ర ఎలిమెంటరీ టీచరు మేనేజర్సు ఫెడరేషను, గుంటూరు, సభ్యులు శ్రీ పాములపాటి వెంకటకృష్ణయ్యచౌదరి నాయకత్వమున శ్రీ డైరెక్టర్ వారి వద్దకు యీనెల 5 తేదిని అతివరలో కార్యనిర్వాహకవర్గమునందు తీర్మానించినటుల నొక రాయబారము వెడలిరి. ఈ రాయబారమునందు ప్రెసిడెంటు కే. బి. శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంటు కే. బి. రామారావు, ఆర్గనైజింగు సెక్రెటరీ డి యల్. నారాయణ, కే. వి. సుబ్బారావు, (కృష్ణా), బి. జానకిలేశ్వర్లు, (గుంటూరు), కే. సోమన్నపట్నాయకు, (దక్షిణవైజాగ్) కే. అప్పల నరసింహులు (ద వైజా.) జి. గోపాలకృష్ణయ్య, (సెక్రెటరీ) కే. భైరవస్వామి, (ట్రెజరరు) గలరు.

రాయబారులు ఎయిడెడు పాఠశాలలకు స్థానిక పర్షనులనుబట్టి అర్ధగ్రాంటులనీయవలసినదిగా కోరగా ఆ విషయమాలోచనలో నున్నదనియు యుద్ధభత్యముల విషయము ప్రభుత్వమువారికి దెల్పినట్లును, పైమున్సిఫులు నేర్పరుపవలుయుండదనియు గ్రాంటుల స్కేలు యివివరలో రెండుసార్లు హెచ్చించినట్లును, త్వరలోనే తిరిగి ఆ విషయమాలోచించునట్లును, అదనపు గ్రాంటు నెక్కువ జేయుట కిపు డవకాశము లేదనియు, గ్రాంటులను నెల కొకసారి యిప్పించే విషయములో కొంత కష్టమున్నదనియు శ్రీ వేంకటకృష్ణయ్యగారి సూచనలతో ఆ విషయమాలోచింపబడు ననియు, సామూహికజరిమానాలనుండి మినహాయించబడిన బోర్డుటీచర్ల వివరములను తమకు తెలుపవలసిన దనియు, డైరెక్టరుగారు సావధానముగా ప్రశ్నలకన్నిటికిని సమాధానము చెప్పిరి.

బందరు మునిసిపల్ బడ్జెటు

బందరు, డిశంబరు 14:—

12 వ తేదీన జరిగిన బందరు మునిసిపల్ కౌన్సిలు యొక్క సాధారణసభవారు 1942-43 సం॥పు రివైజ్డు బడ్జెటును, 1943-44 సం॥పు బడ్జెటు ఎస్టిమేటులను ఆమోదించిరి. ఈ రెండు బడ్జెటు అంచనాల ఫలితములు ఈ విధముగాయున్నవి. రు 26888/- మునిసిపల్ నిబ్బందీకి కరవుబత్తెములకు, రూ 1500/- స్వీపర్సు, స్కావెంజర్లకు బోనసుల నిచ్చుటకు, రూ 1000/- పాఠశాలవాళ్ళకు కాలికి చెప్పులదప్పయికి, రు 2000 లు, మార్కెటునందు పాతకుండల బజారుకు పోవు ఇరుకుసందు వెడల్పుచేయుటకుగాను ఒకగిద్దంగి కొనుటకును, రూ 34000/-లు రోడ్లమరమ్మతులకును, రూ 2000/- వీధులలో పాయిఖానాల వసూళ్ళడిపాజిటుకు డబ్బాలు ఏర్పాటుచేయుటకును, ప్రాథమిక విద్యాబడ్జెటులలో పై రెండు సం॥ములకు రూ 10480/-లు ఉపాధ్యాయులకు కరవుబత్తెముల నిచ్చుటకును ఏర్పాటులు చేయబడెను. (స్వ. వి.)

రామచంద్రపురంలో ఆహారవిస్తరణవారం

రామచంద్రపురం, డిశంబరు 16:—

రామచంద్రపురం తాలూకాలో మదరాసు వ్యవసాయశాఖ డైరెక్టరుగారగు శ్రీ పి. హెచ్. రామిరెడ్డిగారి అధ్యక్షతక్రింద 9-12-42 వ తేదీని ప్రారంభింపబడిన ఆహారవిస్తరణోద్యమవారము నిన్న సాయంత్రముతో పూర్తి అయింది. సెంట్రలు బ్యాంకు భవనములో ఏర్పాటుచేయబడిన వ్యవసాయ ప్రదర్శనమును కపిలేశ్వరపురం జమీందారుగారగు శ్రీ శ్రీ బంగు బుచ్చి సర్వారాయుడుగారు బహిరంగ పరిచారు. రెండవదినమున పసలపూడిలో డైరక్టరుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. ఆ రాత్రి రామచంద్రపురంలో విద్యాధికులచే 'సంస్కారము' అనే వ్యవసాయకృషివల్ల విద్యాధికుల నిరుద్యోగ సమస్యా పరిష్కారము సూచించు నాటకము ప్రదర్శింపబడింది. తదితరరోజులలో తాలూకా డిమాన్‌స్ట్రేటరుగారగు శ్రీ జి. సత్యనారాయణగారు తాలూకాలోని వివిధగ్రామాలలో సహకారసంస్థల సహాయమున పథలు, ప్రచారం జరిపించారు. పశువుల ప్రదర్శనం, వ్యాయామ ప్రదర్శనము, భరతనాట్యము, సంగీతపు పోటీలు మొదలగునవి జరిగాయి.

ఆఖరురోజగు నిన్న బిల్లాజడ్జిగారి పతిమణి శ్రీమతి ఎం. అనంతనారాయన్ గారి అధ్యక్షతక్రింద బహిరంగసభ రామచంద్రపురంలో జరిగింది. ప్రదర్శనములలో ప్రాముఖ్యము వహించినవారందరికి బహుమతులీయబడ్డాయి. ఆహార విస్తరణోద్యమ సంఘ అధ్యక్షులగు శ్రీ బిక్కిని వేంకటరత్నముగారి అంత్యోపన్యాసముతో ఉద్యమవారము ముగింపబడింది. (స్వ. వి.)

అంధ్రరాష్ట్ర క్రైస్తవమహాసభ

గుంటూరు, డిశంబరు 17:—

ది 30-12-42 న, గుంటూరులో జరగునట్లు ఏర్పాటు చేయబడిన, ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ మహాసభయొక్క సమావేశము కారణాంతరములచేత, వాయిదా వేయబడినది. తారీకు త్వరలో తెలియజేయబడును అని అర్గనైజరు కె. హెచ్. లూతరుగారు వ్రాయుచున్నారు.

భీమవరం ప్రాంతాన విషజ్వరాలు

ప్రజలలో ఆందోళన

భీమవరం, డిసంబరు 17:—

ఇటీవల ఈ ప్రాంతంలో విషజ్వరాలు, ముమ్మరంగా ఉన్నాయి. ఆ జ్వరము యొక్క తీరు నూతనరూపములో ఉంటోంది. అసలు జ్వరం అంకురము కావడమే 106 డిగ్రీల టెంపరేచరుతో ఆరంభమవడము. కొన్ని కొన్ని కేసులలో 107 కూడా కావడమూ, మరునాటికి 96 డిగ్రీలకు దిగజారడము, జరుగుతూ ఉండట. ఈ ప్రాంతంలోని వైద్యులు ఈ కేసులయొక్క పుట్టుపూర్వోత్తరాలు అర్థంకాక తల్లక్రిందులౌతున్నట్లు తెలుస్తూ ఉంది. జ్వరం తగిలిన కేసులలో బ్రతికి బయటపడినవి చాలా అరుదు అని తెలుస్తోంది. క్వయినా అంగుబాటులో లేని హేతువుచేత డాక్టరులకు చెయ్యి బిరిగినట్లు తలుస్తున్నారు. ప్రజలు ఈ జ్వరాల పేరు చెపితే కంగారు పడిపోతున్నారు. (స్వ. వి.)

సాయిబాబా పేరిట జనవంచన

షిర్డీ సాయిసంస్థాన కమిటీ కార్యదర్శి ప్రకటన

తాణా, డిసెంబరు 11:—

శ్రీ షిర్డిసాయి సంస్థాన కమిటీ కార్యదర్శియగు యస్. యస్. ఖాన్కారుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

కృష్ణాజిల్లాలోని మచిలీపట్టణము వద్దనున్న గూడూరుకు ఒక స్వాములవారువచ్చిరనియు అతడు తాను సాయిబాబాను స్వయంగా ఎరుగుదుననియు తాను సాయిబాబా బల్లనే షిర్డీలోని సాయిసంస్థానమునకు మహంతుగా నియమింపబడెననియు, చెప్పి షిర్డీలో సాయిబాబా బ్రావద్ద తాను పూజలు చేయించెదనని గూడూరులోని జనులవద్ద చాలా ద్రవ్యమును వసూలుచేయుచున్నట్లు నాకు లేఖలువచ్చినవి. పదుచు స్త్రీలచే ఉపచారములు చేయించుకొనుచు, సబ్బులను రుద్దుకొనుట, మెత్తని పరుపులపై పవళించుట మొదలగు భోగోపచారములను పొందుచున్నాడు. ఈస్వామి చెప్పెడి మాటలు, సత్యమా? అని ప్రశ్నించుచు పలువురు నాకు వ్రాసిరి.

సాయిబాబా సమాధికి మహంతుగా నియమింపబడిన స్వాములవారు ఎవరున్నూ లేరు. అట్టి ప్రవర్తనగల స్వాములవారు అచటికి వచ్చియున్నయెడల, అతను జనులను వంచించుచున్నాడనియు, అతడు చెప్పిన విషయములు అసత్యములనియు జనులు గ్రహించవలెను.

రామచంద్రపురంలో ఆహారవిస్తరణవారం

రామచంద్రపురం, డిశంబరు 16:—

రామచంద్రపురం తాలూకాలో మదరాసు వ్యవసాయశాఖ డైరెక్టరుగారగు శ్రీ పి. హెచ్. రామిరెడ్డిగారి అధ్యక్షతక్రింద 9-12-42 వ తేదీని ప్రారంభింపబడిన ఆహారవిస్తరణోద్యమవారము నిన్న సాయంత్రముతో పూర్తి అయింది. సెంట్రలు బ్యాంకు భవనములో ఏర్పాటుచేయబడిన వ్యవసాయ ప్రదర్శనమును కపిలేశ్వరపురం జమీందారుగారగు శ్రీ శ్రీ బంగు బుచ్చి సర్వారాయుడుగారు బహిరంగ పరిచారు. రెండవదినమున పసలపూడిలో డైరక్టరుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. ఆ రాత్రి రామచంద్రపురంలో విద్యాధికులచే 'సంస్కారము' అనే వ్యవసాయకృషివల్ల విద్యాధికుల నిరుద్యోగ సమస్యా పరిష్కారము సూచించు నాటకము ప్రదర్శింపబడింది. తదితరరోజులలో తాలూకా డిమాన్‌స్ట్రేటరుగారగు శ్రీ జి. సత్యనారాయణగారు తాలూకాలోని వివిధగ్రామాలలో సహకారసంస్థల సహాయమున పథలు, ప్రచారం జరిపించారు. పశువుల ప్రదర్శనం, వ్యాయామ ప్రదర్శనము, భరతనాట్యము, సంగీతపు పోటీలు మొదలగునవి జరిగాయి.

ఆఖరురోజగు నిన్న బిల్లాజడ్జిగారి పతిమణి శ్రీమతి ఎం. అనంతనారాయన్ గారి అధ్యక్షతక్రింద బహిరంగసభ రామచంద్రపురంలో జరిగింది. ప్రదర్శనములలో ప్రాముఖ్యము వహించినవారందరికి బహుమతులీయబడ్డాయి. ఆహార విస్తరణోద్యమ సంఘ అధ్యక్షులగు శ్రీ బిక్కిని వేంకటరత్నముగారి అంత్యోపన్యాసముతో ఉద్యమవారము ముగింపబడింది. (స్వ. వి.)

పాముల వెంకయ్యగారు బాపట్లకు బదిలి

నిడుబ్రోలు, డిసెంబరు 16:—

డి. పి. డబ్లియు. శాఖలో పనిచేయుచు నిజాంపట్నములో వుంటూవున్న పాముల వెంకయ్యగారు బాపట్ల సబ్ డివిజనల్ ఆఫీసుకు మార్చబడిరి. పాము కరిచినవారికి వార్జీ లేకుండా డి. పి. డబ్లియు. వారి పెలిభోను ఉచితముగా వుపయోగించవచ్చునని యాక్టింగ్ యిక్యూటివు ఇంజనీయరుగారు ఆర్డరుయిచ్చిరి. పాము మంత్రము వేయించుకొనువారు యెచ్చటనుంచి అయిన బాపట్ల సబ్ డివిజనలు ఆఫీసుకు ఎట్టి భర్చులేక పాముల వెంకయ్యగారికి ఫోనులో చెప్పి మంత్రము వేయించుకొనవచ్చును. (స్వ. వి.)

తాడిపర్తి తాలూకా ఇరిగేషన్ కాన్ఫరెన్సు

తాడిపర్తి, డిసెంబరు 17:—

ప్రతి సంవత్సరము జరుపబడు తాలూకా ఇరిగేషన్ కాన్ఫరెన్సు నిన్నటిదినం బళ్లారి ఎగ్జిక్యూటివు ఇంజనీయరుగారు, ఈ గ్రామం ముసాఫరు బంగళాలో జరిపిరి. తాలూకాలోని రైతులు కొంతమంది సమావేశమునకు వచ్చియుండిరి. తాలూకాకు సంబంధించిన నీటిపారుదల సమస్యలు కొన్ని చర్చింపబడెను. (స్వ. వి.)

జన్మ నిగ్రహం

సుఖజాన్యము లంటకుండుటకు, జన్మ నిగ్రహమునకు అమెరికన్ రబ్బరు సాధనములు వాడుకొనవచ్చును. స్త్రీలకు రు 2-8-0, పురుషులకు 6 పెట్టెకు 2-8-0 వేలలాభ ఉచితము.

Dr. A. S. Murthy, Chicacole.

గణరంగానికి సిద్ధమయ్యేయోధుడు, కవచము ధరిస్తాడు. పరుశుఖడ్గమును చేతబడతాడు. ఐనా రక్షణకోసం అడాలును పట్టుకుంటాడు. అది అతనికి అవసరం.

జీవితంకూడా వొక మహాసమరం. అందులో వేరువేరు అవసరకార్యాలు చేయడానికి కావలసిన నిపుణత వున్నప్పటికీ ధైర్యాన్నీ రక్షణభారాన్నీ యివ్వగలది లేకుండా తీరని కోరికలతో జీవిత భారాన్ని యీడ్వలేక యీడ్చేవారు యెంతోమంది వున్నారు.

మంచి రక్తంతో, మంచి బలంతో, మంచి తేజస్సుతో - యోధుని డాలుకువలెనే మానవునకు రక్షణ యివ్వగలది "అమృత" అమృత సేవిస్తే ఆత్మశక్తికి శ్రేష్ఠమైన దేహదార్ఢ్యత అలవడుతుంది. ఓపిక పట్టుదల హెచ్చించి ఉత్సాహవంతులుగ చేస్తుంది.

అమృత అన్నిచోట్ల దొరుకుతుంది.

కేసరికుటీరం లిమిటెడ్, మద్రాస్.

దగ్గు
ఉబ్బసము
ఆయాసముమరియు
సకలమనస్వాసకోశవ్యాధుల
మీదను

అమోఘముగా
పనిచేయును

కాశ్మీర్
అన్నిచోట్లదొరకును

కేరసముద్రంఫార్మసీ.రాజమండ్రి

ఉచితము

అందంలోను, డిజైనులలోను, వర్ణంలోను, కాంతిలోను కేవలం బంగారంతోచేసిన నగలవలెనుండు అమెరికన్ న్యూగోల్డు ఆభరణాలకు ఏజన్సీని తీసుకొనినచో మీరు నెలకు రూ. 500/-లు సంపాదించుకోగలరు. ఒకజత చెవిపోగులు, రెండు ఉంగరాలు, 2 జతల గాజులు, 4 తులాల అమెరికన్ న్యూగోల్డు చాంపిలు సెట్టుగా పంపబడును. ఏజన్సీ మరతులు, క్వాటలాగు ఉచితంగాపంపబడును. 8-2-124)

AMERICAN N. G. COMPANY,
Post Box No. 61 (A. P. M.) Lahore (India.)

భారత విమానదళమునకు రిక్రూటుమెంటు

భారత విమానదళమున ఈక్రింది ఉద్యోగములలో శిక్షణపొందగోరు అభ్యర్థులను చూచి సెలెక్టు చేయుటకుగాను అసిస్టెంటు టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసరు (విమానదళము) మద్రాసు వచ్చెదరు.

వైర్లెస్ ఆపరేటర్లు, ఇన్‌స్ట్రుమెంటు రిపేరర్లు, ఆర్మరర్లు,	ఎయిర్ గన్నర్లు; మెకానిక్కులు, వగైరా.

పట్టణం.	సందర్శించు ప్రదేశం.	తేదీ.
మద్రాసు	టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసు,	21—12—42 నుంచి
	పురుషేటలైన్స.	24—12—42 వరకు

దరఖాస్తుదార్లు తమవిద్య మొదలగు అర్హతలను తెల్పు సర్టిఫికెట్లతో హాజరుకావలెను. మెట్రిక్యులేషను ప్యాసైగాని, అంతకంటె చదివిగాని యుండి 18 నుంచి 38 సంవత్సరములలోపల వయస్సుగలవారు మాత్రమే దరఖాస్తుచేయ నర్హులు.

స్వయముగా హాజరుకాలేని అభ్యర్థులు ఉత్తరముద్వారా ఈ క్రిందివారికి దరఖాస్తు చేసుకోవలెను.

అసిస్టెంటు టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసరు,
కారన్‌వాలిస్ బారక్సు, బెంగుళూరు.

నిజమైన 'రేంజర్'
గడియారపు 'రోమర్'
విలువ 'రిలయన్సు'

నమ్మకమైనవిగా రుజువు కాబడిన
మూడు గడియారములు

చాలకాలము సరిగా పనిచేయుటకు
గ్యారంటీ యివ్వబడును



రేంజర్

తెల్లని కేసు, మాయని ఊక్కు వెనుకభాగము
రోలెక్సు ట్యూడర్ లివర్ మూమెంటు.

సాదా డయలు ... రు. 55
రేడియం డయలు ... రు. 60



రోమర్

కర్వుడు తెల్లని కేసు. మాయని ఊక్కు వెనకభాగము - మంచితికి సరిపోవును. 15 జూయల్ లివర్ మూమెంటు. మంచి నాణ్యము కలది.

సాదా డయలు ... రు. 50
రేడియం డయలు ... రు. 55



రిలయన్సు

గ్యారంటి గోల్డుగోల్డుకేసు. మాయని ఊక్కు వెనకభాగము. దుమ్ము, చెమటవల్ల పెడిపోకుండుటకు స్టాండింగ్ స్టైవద్ద స్పైవల్ కాలకు అమర్చబడినది. 15 జూయల్ స్విస్ లివర్ మూమెంట్

సాదా డయలు ... రు. 50

వెగడియారము లన్నింటికి రెండేండ్ల
వ్రాతపూర్వకమగు గ్యారంటీ యివ్వబడును.

Orr & Sons Ltd.
MADRAS
POST BOX No. 34 MADRAS

Prinred & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.